మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 30 నవంబరు 2024 పేజీలు 8



# రైతు సదస్సుకు విశేషమైన ఆదరణ

**- హాజరైన మంత్రులు తుమ్మల,ఉత్తమ్ - రెండో రోజు రైతులు భారీ సంఖ్యలో హాజరు**

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న మూడు రోజుల రైతు పండుగ, రైతు సదస్సుకు విశేషమైన ఆదరణ లభిస్తుంది. సదస్సు రెండవ రోజు ఉమ్మడి జిల్లా రైతులతోపాటు చుట్టు పక్కల జిల్లాల నుండి రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసుధన్ రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి,





అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశి క్రిష్ణ, నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు సంఘాల అధ్యక్షుడు కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కమిషనర్ గోపి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్, రాష్ట్ర పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్. హరీష్, వ్యయసాయ అనుబంధ శాఖల ఉన్నతాధికారులు, ఆదర్శ రైతులు, ఉమ్మడి జిల్లా, చుట్టూ పక్కల జిల్లా రైతులు భారీ సంఖ్యలో హాజరై వ్యవసాయ స్టాళ్లు పరిశిలించడంతో పాటు రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి భద్రత ఏర్పాట్లను పరిశీలించిన రెండవ మల్టీజోన్ ఐజి సత్యనారాయణ



**పాలమూరు మేజర్ న్యూస్:** నేడు మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్ లో జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన, రైతు దినోత్సవ సభ ఏర్పాట్లను రెండో మల్టీజోన్ ఐజి సత్యనారాయణ ఇతర పోలీస్ శాఖ అధికారులు,సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు. వాసవి కన్వెన్షన్ హాల్ పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పోలీసు సిబ్బంది తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఎనిమిది మంది ఎస్పీలు 9 మంది ఐపీఎస్లు 8 మంది అడిషనల్ ఎస్పీలు 20 మంది డిఎస్పీలు 40 మంది సిఐలు 95 మంది ఎస్ఐలు 380 మంది ఏఎస్ఐలు 680 మంది కానిస్టేబుల్లతో పాటు ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ నుండి జడ్చర్ల వైపు వచ్చే వాహనాలు జడ్చర్ల ఫ్లై ఓవర్ ఎక్కకుండా ఎడమవైపు కిందకు దిగి, ఫ్లై ఓవర్ క్రిందనుండి మహబూబ్ నగర్ రూట్ లో వచ్చి పిస్తా హౌస్ బై పాస్ నుండి కొత్త కలెక్టరేట్ మీదుగా అమిస్తాపూర్ శివారులో ఉన్న గిరిధారి వెంచర్ ఎదురుగా వున్న పార్కింగ్ 1 లో వాహనాలు నిలపాలని చెప్పారు.మక్తల్, నారాయణపేట నుండి మహబూబ్ నగర్ కి వచ్చే వాహనాలు 1- టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర రైట్ టర్న్ తీసుకొని నేరుగా అమిస్తాపూర్ శివారు గిరిధారి వెంచర్ ఎదురుగా వున్న పార్కింగ్-%×% లో నిలపాలన్నారు.

# రైతు పండుగ సంబరాలను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు పండుగ సంబరాలలో జిల్లా రైతులు భాగస్వాములై విజయవంతం చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో రైతు పండుగ సీఎం సభ కు జిల్లా రైతులను తీసుకు వెళ్లేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా అధికారులు, తహాసిల్దారులు, ఎంపీడీవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30 న మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండుగ సంబరాలకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్నారని, ఆ సంబరాల సభకు నారాయణపేట జిల్లాకు చెందిన రైతులు, మహిళా సంఘాల సభ్యులను తీసుకువెళ్లేందుకు 95 బస్సులలో ఏర్పాటు చేయడం జరిగిందని, మండలాల వారీగా రైతులు, మహిళా సంఘాల సభ్యులను బస్సులలో తీసుకువెళ్లి, తిరిగి క్షేమంగా వారిని గమ్యస్థానాలకు చేర్చాలని ఆమె అధికారులకు సూచించారు. అయితే సీఎం సభ షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని మండలాల నుంచి రైతులు, మహిళా సంఘాల సభ్యులు మహబూబ్ నగర్ సభాస్థలికి మధ్యాహ్నం 2:30 గంటల వరకు చేరుకునే విధంగా ప్రణాళిక ను రూపొందించి వారికి మధ్యాహ్న భోజన వసతి ని కల్పించాలని ఆమె తెలిపారు. ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారితో

మిగతా 2లో

# వెయ్యి కాళ్ళ జెర్రిలాంటి ఆంధ్ర నాయకులను ఎదిరించి కె.సి.ఆర్ తెలంగాణ సాధించిన కెసిఆర్..

- దీక్ష దివాస్ సాక్షిగా కె.సి.ఆర్ పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాడాలి.
- రైతులను నట్టేట ముంచినందుకా కాంగ్రెస్ పండుగ సంబరాలు..
- తెలంగాణ వ్యతిరేక శక్తులను అరికట్టేందుకు మరోసారి దీక్షా దివాస్ చేపట్టాలి....
- వనపర్తి దీక్ష దివస్ లో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ. కెసిఆర్ ఆదేశాల మేరకు శు క్రవారం దీక్షాదివాస్ కార్యక్రమం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశములో మొదట తెలుగుతల్లికి పూలమాలలు సమర్పించి అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులు అర్పించిన పార్టీ శ్రేణులు 2నిముషాలు మౌనం పాటించారు.అనంతరం కె.సి.ఆర్ కటౌట్ కు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఉద్యమకాలం నాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ పలువురు ఉద్యమకారులు ప్రసంగించారు.ఈ సమావేశములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చావు నోట్లో తలకాయపెట్టి తెలంగాణ సాధించారని అన్నారు.సుదీర్ఘ ఉద్యమములో కె.సి.ఆర్ చేపట్టిన దీక్షదివాస్ తెలంగాణ సకల జనులను ఏకం చేసిందని అన్నారు. దీక్షా దివాస్ మరోసారి తెలంగాణ వ్యతిరేక శక్తులను అరికట్టేందుకు చేయాల్సిన పరిస్థితి మరోసారి వచ్చిందని అన్నారు.14ఏండ్ల సుదీర్ఘ పోరాటం మరియు 10ఏండ్ల అధికారంలో కె.సి.ఆర్ సంక్షేమ పథకాలలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపారని అన్నారు అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేక కె.సి.ఆర్ ని నిత్యం తిడుతూ కె.సి.ఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు జేసిందని ప్రచారం చేస్తోందని వాస్తవంగా కె.సి.ఆర్ అధికారం కోల్పోయేనాటికి కేవలం 88వేల కోట్ల అప్పు మాత్రమే ఉన్నదని మరి కాంగ్రెస్ పార్టీ వచ్చిన 11నేలల్లో 85వేల కోట్ల అప్పూజేసిందని అన్నారు. కె.సి.ఆర్ రాష్ట్ర సంపద సృష్టించి ప్రజల మనసు తెలుసుకొని అనేక సంక్షేమ పథకాలు రైతు బంధు,రైతు భీమా,రైతు రుణ మాఫీ వంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు నూతన ప్రాజెక్టులకు రూపకల్పన చేసిందని అన్నారు.కె.సి.ఆర్ ప్రభుత్వం రైతులకు 72వేల 815కోట్లు రైతు బంధు,రైతు భీమా 5వేల కోట్లు,55నుండి 60వేల కోట్లు కరెంట్ సబ్సిడీ ఇచ్చారు. మిషన్ భగీరథ 46వేల చెరువులను మరమ్మతు చేయడం జరిగింది.

మిగతా 2లో

## సమగ్ర శిక్షణ లో పనిచేస్తున్న కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యుల రైజ్ చేయాలి
### నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** రాష్ట్ర జాక్ జేఏసీపిలుపు మేరకు సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రం లో నిరసన ప్రదర్శన చేశారు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో నిరసన ప్రదర్శన చేశారు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి అని డిమాండ్ చేసారు గత ప్రభుత్వంలో పిసిసి అధ్యక్షునిగా ఉన్న రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులు 25 రోజులు సమ్మె చేసిన సందర్భంగా మా యొక్క శిబిరాన్ని సందర్శించి మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక నెలలోపు మీ సమస్యల్ని ఛాయ తాగి వచ్చే అంత లోపు పరిష్కరిస్తానని మాకు స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది ఈరోజు ప్రభుత్వం అధికారంలో ఉన్నందున గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో చిన్నచింతకుంట సమగ్ర శిక్ష ఉద్యోగులు విజయసింహా, ప్రవీణ్, మజార్, ప్రసన్న కుమారి, కవిత, రాజేందర్, పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉత్తమ బోధన
### మండల విద్యాధికారి పి, మురళీకృష్ణ



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉంద్యాల గ్రామ ప్రాథమిక పాఠశాలకు ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల్లో నుంచి విద్యార్థుల కోసం 25 వేలు రూపాయలు అట్టి నిధుల్లో నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ఉదయ భాస్కర్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డిజిటల్ తరగతుల కోసం 24 వేల రూపాయలు ఖర్చు చేసి టీవీ తీసుకువచ్చారు. టీవీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ మురళీకృష్ణ ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, ఏ ఏ పి సి చైర్మన్ వసంత ఏ ఉదయ భాస్కర్ జ్యోతిని వెలిగించి టెంకాయలు కొట్టి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉత్తమ బోధన అందించడం జరుగుతుందన్నారు ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల ఒకే మైదానంలో ఉండడంతో విద్యార్థులకు సరైన బోధన అందడం లేదు అన్నారు గ్రామస్తుల సహాయ సహకారాలు అందిస్తే ప్రభుత్వం నూతనంగా ఇచ్చిన భవన నిర్మాణానికి గ్రామం నుండి ఖర్చు చేసి పాఠశాల ను పున్న నిర్మాణం చేసుకుందాం అన్నారు. వారి మాటలను అంగీకరించిన గ్రామస్తులు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఆర్పి విజయ్ సింహ ఉపాధ్యాయులు ఎస్ స్వాతి ఎం తిరుపతమ్మ డి స్వర్ణలత బి శివాని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రేపు తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాలు

పాలమూరు మేజర్ న్యూస్: డిసెంబరు 1 తేది ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎం.డి.ఖాజామైనుద్దీన్, కొప్పోలు యాదయ్య,ప్రచార కార్యదర్శి ఆర్.ప్రమోద్ కుమార్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక న్యూ టౌన్ లోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు తెలంగాణ సాహితీ ఉత్సవాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం వరకు నివేదికలు, భోజనం అనంతరం కవి సమ్మేళనం ఉంటుందని తెలిపారు. అతిథులుగా తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాలేశ్వరం శంకరం, తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన, ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ, వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ విజేత వెంకటరెడ్డి హాజరు కానున్నారని,కవులు కళాకారులు,సాహితీవేత్తలు, రచయితలు, సాహిత్యభిమానులు పాల్గొని కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యుత్ షాక్ తో భర్త మృతి భార్య చంద్ర బాయ్ కి
### రూ. 5 లక్షల చెక్కును అందజేసిన, ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండలం లోని కురుమూర్తి గ్రామానికి చెందిన మహేష్ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందడం వలన విద్యుత్ శాఖ తరపున రూ 5, లక్షల ఇన్సూరెన్స్ చెక్ ను స్థానిక నాయకులతో కలిసి మహేష్ సతీమణి చంద్ర బాయి కి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి చేతుల మీదఅంద చేశారు. చెక్కు అందజేసిన వారిలో మండల విద్యుత్ అధికారి, సురేష్ బాబు మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప శేఖర్ జయరాజ్ గ్రామస్తులు ఉన్నారు.

# వెయ్యి కాళ్ళ జెర్రిలాంటి ఆంధ్ర నాయకులను ఎదిరించి
# కె.సి.ఆర్ తెలంగాణ సాధించిన కెసిఆర్..

(మొదటి పేజీ తరువాయి)





46వేల కోట్లతో ఇంటింటికీ మంచినీటి పథకం తీసుకొచ్చారు దేశములో చిన్న రాష్ట్రంలో 33 జిల్లాలు ఏర్పాటు చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. రైతులను కె.సి.ఆర్ రాజును చేశాడు కాంగ్రెస్ మాత్రం రైతులకు ఇచ్చిన హామీలు రైతు బంధు,రైతు భీమా, రైతు రుణ మాఫీ, ధాన్యంపై బోనస్ ఎగ్గొట్టి నానా హరిగోస పెడుతుందని రైతులకు ఇచ్చే రైతు బంధు 7200కోట్లు వాళ్ళ కాంట్రాక్టర్లకు ఇచ్చిందని దుయ్యబట్టారు. జూపల్లి గోడమీది పిల్లిలా వ్యవహరిస్తున్నారని ఈ జిల్లాకు మంత్రిగా ఇంకొకరు క్యాబినెట్ ర్యాంక్ ఉన్న నాయకులు మిగిలిపోయిన పాలమూరు రంగారెడ్డి పూర్తి చేయలేకపోతున్నారు కానీ కె.సి.ఆర్ దయతో మంత్రి పదవి ఎలగబెట్టి పదవి పోయిన తర్వాత కూడా అన్ని వసతులు పొంది కె.సి.ఆర్ ని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు.పాలమూరు రంగారెడ్డి పూర్తి అయితే 2లక్షల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెండింగ్లో ఆన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం 4వేల కోట్ల రూపాయలు వెచ్చించి పూర్తి చేసింది కె.సి.ఆర్ అని అదేవిధంగా నార్లాపూర్, యేదుల,ఉద్దండపూర్ ఎత్తిపోతల పథకాలలో టన్నెల్స్,మోటార్స్ ఇచ్చి పూర్తి చేస్తే కాంగ్రెస్ వారికి సాగు నీరు ఇవ్వడానికి చేతకాలేదని అన్నారు. ప్రజలను అబద్ధాల మత్తులో ముంచి ఓట్లు వేయించుకొని ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు గాలికి వదిలేసింది అని అన్నారు. కె.సి.ఆర్ గారు 1లక్ష 63వేల ఉద్యోగాలు ఇచ్చారని మరో 46వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి పూర్తి చేస్తే కాంగ్రెస్ మేము ఇచ్చామని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ఏడాదికి 3లక్షల కోట్ల అధాయముతో అప్పుజెపితే కాంగ్రెస్ ప్రభుత్వం పాత 88వేల కోట్ల అప్పుతో కలుపుకుని 4లక్షల 26వేల కోట్ల అప్పు ప్రజల నెత్తిపై మోపిందని విమర్శించారు. రాష్ట్రములో 1027గురుకుల పాఠశాలలు కె.సి.ఆర్ గారు నాన్యవంతమైన విద్యను అందించినారని నేడు విద్యార్థులకుసౌకర్యాలు లేక ఫుడ్ పాయిజన్ బారినపడి మరణిస్తుంటే పట్టించుకొనే నాథుడే లేదని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే దాకా మరో దీక్షా దివాస్ స్పూర్తితో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర.జిల్లా నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. నందిమల్ల. అశోక్ జిల్లా మీడియా కన్వీనర్

## రైతు పండుగ సంబరాలను విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

(మొదటి పేజీ తరువాయి)

పాటు ఒక పోలీసు కానిస్టేబుల్ ఉంటారని, సమన్వయంతో రైతులను సభకు తరలించి క్షేమంగా తిరిగి తీసుకురావచ్చే బాధ్యత వారిదేనన్నారు. సభకు వెళ్ళే బస్సు కు ఫ్లెక్సీ తో పాటు రైతులందరికీ గుర్తింపు కార్డులను ఇవ్వాలని ఆమె చెప్పారు. బస్సులలో రైతులు, మహిళలకు అవసరమైన తాగునీరు, బిస్కెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. సభ ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణంలో రైతులు, మహిళలకు రాత్రి భోజన వసతిని కూడా కల్పించాలని ఆమె సూచించారు. రైతులు, మహిళలకు ఇచ్చే మధ్యాహ్న ,రాత్రి భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది రాకుండా వారిని జాగ్రత్తగా సీఎం సభకు తీసుకువెళ్లి, తిరిగి క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత అధికారులదేనని ఆమె స్పష్టం చేశారు. మండలాల వారీగా ఎన్ని బస్సులు? మధ్యాహ్నం, రాత్రి భోజన వసతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణంలో సమయపాలన అవసరమని, అదే విధంగా మహిళా భద్రత కూడా చాలా ముఖ్యమని ఆమె తెలిపారు. మొబైల్ ట్రాకింగ్ పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. కాగా శుక్రవారం నాటి రైతు పండుగ సభకు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో వరి కొనుగోలు కేంద్రాలు, కొనుగోళ్లు, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల గురించి సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాల%శీ%, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, తహాసిల్దార్లు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లో ఇద్దరికీ జైలు శిక్ష. - ఎస్సై మాధవరెడ్డి.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలుగులో వివరాలు కల్వకుర్తి మండలం తర్నికల్ తాండాకు చెందిన ఇస్లావత్ పత్య, అదేవిధంగా తెలకపల్లి మండలం కార్వంగా గ్రామానికి చెందిన పోలేపల్లి కురుమయ్య డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడడం జరిగిందని ఎస్సై వివరించారు, వీరిద్దరిని కల్వకుర్తి న్యాయమూర్తి ముందు హాజరు పరచగా రెండు రోజుల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి 100 రూపాయల చొప్పున జరిమానా విధించడం జరిగిందని ఎస్సై వెల్లడించారు, మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు.

## 6 గ్యారంటీల కాంగ్రెస్ ప్రజా పాలన పేరుతో తెలంగాణలో అమలు కానీ పథకాలు

- రైతు పండుగలతో ప్రజలని మోసం చేసే కుట్ర రైతులు ఎవరు ఈ కార్యక్రమాలకు వెళ్లొద్దు
- యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం బి జె పి కార్యాలయంలో పత్రిక సమావేశంలో పల్లె తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అమలు గానీ హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది. ముఖ్యంగా యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని మోసపూరిత హామీలు చెప్పిన రేవంత్ రెడ్డి , మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన హామీ ఎటు పోయింది.నిరుద్యోగ భృతి 4000 రూపాయలు చెల్లిస్తామన్నారు.18 ఏళ్ళు పైబడి చదువుకునే ప్రతి యువతకి ఎలక్ట్రానిక్ స్కూటీ ఇస్తామన్నారు .యూత్ కమిషన్ ఏర్పాటు చేసి పది లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు .ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామన్నారు .ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు ఫ్రీ ఇంటర్నేషనల్ వైఫై సౌకర్యం ఎటు పోయింది.తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాలలో ప్రాణాలు అర్పించిన యువతి యువకులకు ఉద్యమ అమరవీరులుగా గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, తల్లి,తండ్రి భార్యకు 25 వేలు నెలసరి అమరవీరుల గౌరవ పెన్షన్ ఇస్తామన్నారు .ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను ఎత్తివేయడంతో పాటు జూన్ 2న వారికి తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు .తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి గౌరవ భృతి అందజేస్తామన్నారు.అన్ని ప్రభుత్వ కాంట్రాక్టులలో నిరుద్యోగ యువతకు అవకాశం కల్పిస్తామన్నారు...మీరు చెప్పిన 420 హామీలను నెరవేర్చకుండా నెరవేర్చినట్టుగా గొప్పలు చెప్పుకోవడానికి రేపు మహబూబ్నగర్ జిల్లాలో నిర్వహించే లిరైతు పండుగలిల పేరుతో లక్షల రూపాయల ఖర్చు చేస్తూ ప్రభుత్వ ధనాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వం సిగ్గు తెచ్చుకోవాలి. మీరు చెప్పిన ప్రతి హామీ క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చెయ్యలేని రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా వాసి ముఖ్యమంత్రి అయినందుకు జిల్లా ప్రజలు అందరూ చీకొట్టుకుంటున్నారు. ఇకనైనా మీరు మాటలు చెప్పడం మానుకొని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం .మీ సొంత జిల్లాలలో ప్రభుత్వ గురుకులాలలో పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థిని విద్యార్థులు అందరూ ఇబ్బందులకు గురవుతున్నారు .ఇటు విషయంపై హైకోర్టు సీరియస్ అయిన తర్వాత ప్రభుత్వం మేలుకోవడం సిగ్గుచేటు అని వారు అన్నారు.ముఖ్యంగా రైతులు జిల్లాలో జరిగే రైతు పండుగ కార్యక్రమాలకు ఎవరు వెళ్ళొద్దని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్ నాయకులు రమేష్ గౌడ్ ,సతీష్ గౌడ్, యాదయ్య అరవింద్, హరికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు పండుగ ను విజయవంతం చేద్దాం
### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి. శేఖర్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కేంద్రమైన అమిస్తాపూర్ లో శనివారం నిర్వహించే రైతు పండుగను విజయవంతం చేద్దామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి. శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రైతు పండుగ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని ఆయన తెలియజేశారు. మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి నాయక్, సత్యపాల్ రెడ్డి, రామస్వామి, శ్రీనివాసులు, దిలీప్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్సి కార్యాలయం దగ్గర కాంట్రాక్టు ఉద్యోగులు నిరసన



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంఆర్సి కార్యాలయం దగ్గర విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షణ కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపు మేరకు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వనపర్తి జేఏసీ కార్యదర్శి జి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి ఏడాది కాలమైన రెగ్యులర్ చేయలేదని పే స్కేల్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఇప్పటికి అమలు కాలేదని ఆయన అన్నారు ఎం ఆర్ సి కార్యాలయం దగ్గర నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వహీద్ శ్రీనాథ్ రమేష్ మోహన్ మండల నాయకులు రవి ఈశ్వర్ మహేష్ కృష్ణ రమేష్ అరుణ హంసలత నిర్మల స్వర్ణలత మంజుల మహేష్ తదితరులున్నారు.

### రైతుల పండుగ సంబరాలను విజయవంతం చేద్దాం:బీరం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల రైతులు మరియు మహిళా రైతులకు, మహిళా సంఘాల వారికి తెలియజేయునది ఏమనగా నవంబర్ 30వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ లో జరిగే రైతు పండుగ సంబరాల కార్యక్రమానికి వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం నుండి రైతులు, మహిళలు మరియు యువకులు ఉమ్మడి పాలమూరు ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని ఈ రైతు పండుగ సంబరాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

## బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టులు...



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో నాణ్యతలేని ఆహారంతో ఎంతోమంది పేద విద్యార్థులు దుర్మరణాల పాలవుతుంటే వారికి మంచి భోజనం అందించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి చేపడుతున్న నిరసన కార్యక్రమానికి వెళ్తున్న బీజేవైఎం నాయకులను శుక్రవారం కోస్గి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. జిల్లా బీజేవైఎం కార్యదర్శి బద్రీనాథ్,మండల బీజేవైఎం నాయకులు శ్రీకాంత్ లను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకతూ పై విడుదల చేసారు.ఈసందర్భంగా బద్రీనాథ్,శ్రీకాంత్ లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేదలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని డిమాండు చేసారు. రాష్ట్రంలో వరుస సంఘటనలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాలలో మరియు గురుకులలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపన కోసం విరాళాల సేకరణ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే సంకల్పంతో గ్రామ యువత విరాళాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అందులో భాగంగా ఇంతకు ముందు మాట ఇచ్చినట్టుగా శ్రీ అద్దన్ కన్నిరెడ్డి ఒక లక్ష రూపాయల విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే గ్రామ ప్రజలందరు సహకారం అందించాలని విగ్రహ స్థాపన కమిటీ కోరడమైనది.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై నిర్లక్ష్యం వీడాలి
### - బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి



**అయిజ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఒకటవ తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు మధ్యాహ్నం భోజనం పథకానికి నిధులు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కేవలం 9 మరియు 10వ తరగతి వారికి కూడా సరిగా ఇచ్చే పరిస్థితిలో లేదు దానితోపాటు అయిజ బాలుర ఉన్నత పాఠశాలలో 500 మంది విద్యార్థులు ఉన్న సరైన కిచెన్ వ్యవస్థ లేదు ఆరు బయటనే కట్టెలతోన వంట వండుతున్నారు. కనీసము 500 మంది విద్యార్థులు ఉన్న పర్యవేక్షణకు ఒక్క ప్రభుత్వ ఉద్యోగి కూడా లేరు మంచి నీటి సౌకర్యం సరిగా లేదు దీనితోపాటు ఒక గుడ్డుకు 5 రూపాయలు ఇవ్వటం వలన బయట మార్కెట్లో 7 రూపాయల వరకు పడుతుంది దీనివలన విద్యార్థులకు సరైన పోషక ఆహారము అందించలేక పోతున్నారు. కనీసము అక్కడ నీటి సౌకర్యం లేక మరుదొడ్డిని ఉపయోగించుకోలేకపోతున్నారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు ఏమాత్రం సరిగా లేవు 2023 ఎన్నికల ముందు ఎన్నో ప్రగల్బాలు పలికిన తీరా చూస్తే విద్యార్థులను కనీసం పట్టించుకునే పరిస్థితిలో లేదు మౌలిక సదుపాయాలు కానీ మధ్యాహ్న భోజన పథకం కానీ వీటితోపాటు జిల్లాలో చాలా ప్రభుత్వ స్కూలును శిథిలావస్థలో ఉన్నవి వాటిని తొలగించి వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మించాలని ఎన్నో పర్యాయాలు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా పెడచెవిన పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులకు సరైన పోషకాలతో కూడినటువంటి భోజనం ను సౌకర్యం కల్పించాలి. మంచి నీటి సౌకర్యం కల్పించాలి మరుగుదొడ్లను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలి, శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించి వాడి స్థానంలో కొత్త భవనాలను నిర్మించాలి, ప్రతి ప్రభుత్వ స్కూళ్లలో ఆరుబయట కాకుండా వంట రూములను ఏర్పాటు చేసి గ్యాస్ తో వంట చేయాలి వంట చేసే ఏజెన్సీ వారికి సరైన సమయానికి బిల్లులు చెల్లించాలి. వీటన్నింటిని వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది. లేనియెడల అంచలంచలుగా ఉద్యమం చేపట్టి కచ్చితంగా విద్యార్థిని విద్యార్థుల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాడి ఫలితం వచ్చేంతవరకు వారి వెంట నే ఉంటామని జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలం బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శిలు కంపాటి భగత్, ప్రదీప్ స్వామి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మణాచారి, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు వీరేష్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మోసం చేసి రైతు పండగల పేరుతో డ్రామాలు...



**కోస్గి మేజర్ న్యూస్:** గత ఎన్నికలలో రైతులకు ఈ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసింది చాలక రైతు పండగలంటూ మరోసారి రైతులను మోసం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధపడుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నమాజి అన్నారు.శుక్రవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుకుండా ప్రభుత్వం మిల్లర్ల తో కుమ్మక్కై రైతులను మోసానికి గురిచేస్తున్నారని అన్నారు. జూటా మాటలతో గద్దెనెక్కిన ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదని అన్నారు.ఈనెల 30న మహబూబ్ నగర్ జిల్లాలో రైతు పండగలు పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. లగచర్ల లో రైతులు వద్దంటున్న ఫార్మా కంపెనీలు ఎందుకు పెడుతున్నారని అన్నారు.బలవంతంగా రైతుల పొలాలు తీసుకుని కంపెనీలు తీసుకురావడంలో ముఖ్యమంత్రి ఉద్దేశ్యం ఏమిటని ప్రశ్నించారు.రైతుల పరామర్శలకు లాగచర్లకు వెళ్తున్న ఎంపీ అరుణమ్మను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని అన్నారు.గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్రాన్ని నాశనం చేయడంతో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదని మీకు పట్టం కట్టారు. మీ హయాంలోనైనా తెలంగాణకు మేలుజరుగుతుందని ప్రజలు భావించారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాలను అవలంబిస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నేటెస్తున్నారని అన్నారు.ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం చెందిందని అన్నారు.కేంద్రం తెలంగాణాకు అనేక నిధులు ఇచ్చిన ప్రభుత్వం ప్రజలకు ఎందుకు న్యాయం చేయడం లేదో అర్థం కావడం లేదని అన్నారు.ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగులపల్లి ప్రతాప్ రెడ్డి,బీజేపీ తాలూకా కో కన్వీనర్ కోటకొండ రాము,బీజేపీ మండల అధ్యక్షుడు సీబీ వెంకటేష్,బీజేపీ పట్టణ అధ్యక్షుడు బీడీల శ్రీకాంత్,జిల్లా బీజేపీ యువమోర్చా కార్యదర్శి బద్రీనాథ్,శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ కార్యకర్త పరశురాములు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం..
### - మృతుని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి...



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** అనారోగ్యం కారణంగా మంగళవారం మృతి చెందిన జగత్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పరశురాములు కుటుంబాన్ని పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర బీఆర్ఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు. మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు.. జగత్ పల్లి గ్రామానికి చెందిన మృతుడు పరశురాములు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినాడు మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి శుక్రవారం మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ పరిస్థితిని అడిగి పిల్లల చదువుల గురించి తెలుసుకున్నారు పరుశరాములు కుటుంబానికి భవిష్యత్తులో పూర్తి సహకారం అందిస్తానని కుమార్తె మరియు కుమారుడు కి భవిష్యత్తులో తన వంతు పిల్లలకు సహాయం అందిస్తానని కుటుంబాని ఆదుకుంటానని హామీ ఇచ్చారు మాజీ మంత్రి వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు. గ్రామస్తులు స్థానిక సర్పంచ్ అనంత మద్దిలేటి కుమార్ యాదవ్ సుఖేందర్ రెడ్డి దత్తాత్రేయ రెడ్డి కృపానంద గౌడ. చంద్రయ్య ఎన్ కృష్ణయ్య జె వెంకటేష్ కురుమన్న ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చరిత్ర గతినే మార్చిన ఆమరణ దీక్ష



**కృష్ణ మేజర్ న్యూస్ :** స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో ఆమరణ నిరాహారదీక్ష కేసీఆర్ చేపట్టి చరిత్ర గతిని మలుపు తిప్పిన ఘనత మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు దక్కుతుందన్ని బిఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్,మాజీ సర్పంచ్ వై.శివప్ప అన్నారు. శుక్రవారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో జరిగే దీక్షా దివాస్ సంబరాల కార్యక్రమానికి మండల బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని 11 రోజులు పాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఉద్యమాన్ని విజయ తీరాలకు మరల్చిన కేసీఆర్ స్వరాష్ట్ర చరిత్రలో నిలిచారని కొనియాడారు. త్యాగాలతో రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ హయంలో గత పదేండ్లు అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్ది,ప్రజలకు సంక్షేమ ఫలాలు, అభివృద్ధి అందించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి, అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్,చేగుంట మాజీ సర్పంచ్ వై.శివప్ప,గుడేబల్లూర్ మాజీ సర్పంచ్ ఆప్రేష్, సంతోష్, చెన్నయ్య గౌడ్, వెంకటేష్, నర్సింహారెడ్డి,కృష్ణ రెడ్డి,సురేష, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సఖీ సేవలపై మహిళలకు అవగాహన సదస్సు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని క్యాతన్ పల్లి గ్రామంలో సఖీ సేవలపై మహిళలకు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి ప్రతినిధులు అయిన కవిత, చంద్రకళ మాట్లాడుతూ మహిళలపై దాడులు హింసను ఆపాల్సిన అవసరం ఉందన్నారు.లింగ వివక్ష లేని సమాజం కోసం అంతా పాటు పడాలన్నారు .ప్రతి ఒక్కరికి చట్టబద్ధ న్యాయం, హక్కులు, బాలిక విద్య మహిళా హక్కులు వంటివి అందాలన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రూప మరియు టీచర్లు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల లో వివిధ సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమగురుకుల పాఠశాల ఇబ్బందుల గురించి మరియు ఆత్మహత్య చేసుకున్న ఏడవ తరగతి విద్యార్థి ప్రవీణ్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం చేస్తూ ఆ కుటుంబానికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు.అదేవిదంగా గురుకుల పాఠశాలలో పరిశుభ్రత గురించి వివరించారు. మరుగుదొడ్లు, మంచి నీటి సమస్య సరిగ్గా లేవు అదేవిదంగా విద్యార్థి ఆత్మ హత్య గురించి బాద్యులైన సిబ్బంది ని సస్పెండ్ చేయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమం లో మదనాపురం మండలం బి జె పి అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, మాజీ జడ్పి చెర్మెన్ లోకనాథ్, వనపర్తి జిల్లా బి జె పి అధ్యక్షులు డి. నారాయణ రెడ్డి,మదనాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బిట్లి రాజశేఖర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్ తో పాటు నాయకులు అగ్రహారం రమేష్ తిరుమలాయపల్లి కురుమన్న, రాములు అజ్జకొల్లు జె, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అయిజ సింగిల్ విండోలో వరి విత్తనాలు అమ్మకం చైర్మన్ మధుసూదన్ రెడ్డి

**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వారి ఆర్ఎన్ఆర్( 15048) రకం వరి విత్తనాలు విక్రయిస్తున్నట్లు అయిజ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు కార్యాలయం ఆవరణలో వరి విత్తనాలను రైతులకు విక్రయించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 15 కేజీల ప్యాకెట్ ను 700 రూపాయలకు ఇస్తారని, కావలసిన రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు ఆధార్ కార్డు జిరాక్స్ లను అందజేసి ఎకరాకు రెండు ప్యాకెట్ల చొప్పున తీసుకెళ్లవచ్చని ఆయన వివరించారు. ప్రస్తుతం ఆర్డీఎస్ కింద రెండో పంటకు నీళ్లు వదులుతున్నామని అధికారులు తెలిపారని, టీబీ డ్యాంలో పుష్కలంగా నీరు నిలువ ఉన్నదని మార్చి 31 వరకు అంతరాయం లేకుండా నీరు అందించే అవకాశం ఉందని ఆయన వివరించారు. అధికారుల స్పష్టమైన హామీ మేరకు రైతులు యాసంగి సీజన్లో కూడా వరి సాగు చేసేందుకు ఉత్సాహం చూపుతున్నట్లు అలాగే బావులు బోర్ల క్రింద కూడా గణనీయంగా వరి పంట సాగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

## మధ్యాహ్నం భోజనం పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి




**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో పాఠశాలలో గల మధ్యాహ్నం భోజనం కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి అని గత ఎనిమిది నెలలుగా పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని మరికల్ మండల విద్యాధికారి కార్యాలయం ముందు మరియు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మరికల్ మండల అధ్యక్షురాలు తిరుపతమ్మ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు కోడి గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు మాగనూర్ మండల కేంద్రంలో ఫుడ్ పాయిజన్ అక్కడున్న ఏజెన్సీ రద్దు చేయడం అన్యాయం అని ఆందోళన వ్యక్తం చేశారు నాణ్యమైన బియ్యాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం నాయకులు గూప వెంకటేష్, అనిత, రాధ, ఆంజనేయులు, రాజేశ్వరి, అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డాటా ఎంట్రీ తీరును పరిశీలించిన ఎంపీడీవో



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా సర్వే పూర్తయిన గ్రామపంచాయతీల డాటా ఎంట్రీ ని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ ఆధ్వర్యంలో జరుగుతున్న డాటా ఎంట్రీ తీరును వనపర్తి ఎంపీడీవో రాఘవ సందర్శించి డాటా ఎంట్రీ జరుగు తీరును పరిశీలించారు. ఇప్పటివరకు 11452 కుటుంబాల సంబంధించి 8512 కుటుంబాల డాటాను పూర్తి చేయడం జరిగింది అన్నారు మిగిలి ఉన్న కుటుంబాల డాటాను రేపటిలోగా కంప్లీట్ చేయమని అక్కడ ఉన్న పంచాయతీ కార్యదర్శులు మరియు ఎన్యూమినేటర్లకు సూచించడం జరిగింది అన్నారుఈ కార్యక్రమంలో ఎంపీ ఎస్ఓ సుస్మిత సీనియర్ అసిస్టెంట్ పరమేశ్వర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు మరియు ఎన్యూమరేటర్స్ పాల్గొనడం జరిగింది.

# తెలంగాణలో రికార్డు స్థాయిలో వరి ధాన్యం దిగుబడి

**- వరి సాగులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్**
**- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**






**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** స్వతంత్ర భారత దేశంలో ఎన్నడూ ఏ రాష్ట్రంలో పండని విధంగా ఈ వానాకాలంలో తెలంగాణ రాష్ట్రంలో 66.7లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని ఇది ఇప్పటి వరకు ఉన్న జీవిత కాల రికార్డు అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అగుచున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల నిర్వహణలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన మూడు రోజుల రైతు పండగ, నవంబర్ 30న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించడానికి శుక్రవారం నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. స్టాళ్లను పరిశిలించన అనంతరం నీటి పారుదల శాఖ మంత్రి రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా వరి సాగు చేసి దేశంలో మొదటి స్థానం సాధించిందన్నారు. అందుకే రైతులు పండగ చేసుకుంటున్నారని చెప్పారు. రైతులకు మంచి పంటలు పండాయని ప్రభుత్వం సైతం దొడ్డు రకానికి మద్దతు ధరకు కొనుగోలు చేసి, సన్న రకం వరి కి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొంటుందని తెలియజేశారు. రైతు పండగ ఏర్పాట్లు, స్టాళ్లు చాల అద్భుతంగా ఉన్నాయనీ ఇందుకు కారణం వ్యవసాయ శాఖ మంత్రి అనుభవం వారి దక్షత అని కొనియాడారు. రాష్ట్ర పరిస్థితులు ఎలా ఉన్నా ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాతి, వ్యవసాయ పక్షపాతి అని అన్నారు. గత పాలకులు రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి అయిదు సంవత్సరాల్లో కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేసిందని, తర్వాత అరకొర రుణమాఫీ చేసి చేతులెత్తేసింది అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 18 వేల కోట్లతో 21 లక్షల మంది రైతుల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన కొంత మంది రైతుల రుణమాఫీ పై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు అండగా ఉండేందుకు ఏది మంచిదో రైతులే చెప్పాలని, మీ సలహాలు సూచనలు వినడానికే ఈ రైతు సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుల అభిప్రాయం మేరకు వారికి మేలు చేసే పథకాలనే కొనసాగిస్తామని తెలియజేశారు. రైతులు పామాయిల్ సాగు చేయాలని 4 సంవత్సరాలు పెట్టుబడి ప్రభుత్వమే భరిస్తుందని, ఈ నాలుగు సంవత్సరాలు అంతర పంట సాగు చేసి అత్యధిక లాభాలు పొందవచ్చన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో రెండు పామాయిల్ మిల్లులు ఏర్పాటు చేస్తామని, పామాయిల్ పంటను రైతు ఇంటివద్దనే కొంటామని రైతులకు పామాయిల్ సాగు పై భరోసా కల్పించారు. వలస జిల్లాగా పేరు పడ్డ మహబూబ్ నగర్ జిల్లాకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు చాలా ముఖ్యమైనదని దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పూర్తి చేయించాలని సభాముఖంగా నీటిపారుదల శాఖ మంత్రిని విజ్ఞప్తి చేశారు . ఎండాకాలం పంట మార్చి లోపల కోతలు ప్రారంభిస్తేనే నూకలు తక్కువ అవుతాయని లేకుంటే బియ్యం నూకల శాతం అధికంగా ఉంటుందన్నారు. అందువల్ల ఎండాకాలం పంటకు నీరు ఎప్పుడూ విడుదల చేస్తారో త్వరగా నిర్ణయం తీసుకోవాలని సహచర మంత్రిని కోరారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసుధన్ రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశి క్రిష్ణ, నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు సంఘాల అధ్యక్షుడు కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కమిషనర్ గోపి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

## రైతు అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకుంటున్నరైతులు

**- ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల మానవాళికి మేలు**
**- ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తలు, మేధావులు**





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు పండగ, రైతు అవగాహన సదస్సులో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన రైతులకు లాభసాటి వ్యవసాయం పై వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆదర్శ రైతులు, మేధావులు అవగాహన కల్పించారు. ఉదయం 10.30 గంటల నుండి అవగాహన సదస్సు ప్రారంభం కాగా సాక్ష్యాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదర్శ రైతులు ఇచ్చిన సూచనలు, సలహాలను ఆలకించడం విశేషం. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రైతులు సైతం మేధావుల సలహాలు సూచనలు శ్రద్ధగా వింటూ వారి సెల్ ఫోన్ నెంబర్లను తెలుసుకొని రాసుకోవడంలో పోటీ పడ్డారు. ప్రకృతి సేద్యం చేసి లాభాలు గడిస్తున్న వివిధ ప్రాంతాల ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ రంగంలో విశిష్ట కృషి చేసిన మేధావులు అందరిదీ ఒకటే మాట. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల మానవాళికి మనుగడతో పాటు మంచి లాభాలు అర్జించవచ్చు అని రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. రసాయనిక మందులతో పండించిన పంట విషతుల్యం అవుతుందని, ఎలాంటి ఆహారాన్ని తిని నేటి యువత అనారోగ్యాల బారిన పడి సత్తువ లేకుండా పోయిందన్నారు. నల్గొండ ఆదర్శ రైతు అంజిరెడ్డి మాట్లాడుతూ తాను ఎలాంటి రసాయన ఎరువులు, పిచికారి మందులు వాడకుండా కేవలం సేంద్రియ ఎరువులు వాడుతూ, చిన్న చిన్న తెగుళ్ళు వస్తె రసాయన మందులు కాకుండా జీవామృతం వాడుతూ 20 ఎకరాల్లో అనేక పంటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందుతున్నట్లు తెలిపారు. ఇదే అభిప్రాయాన్ని లావణ్య, ముకుంద రెడ్డి ఇంకా చాల మంది ఆదర్శ రైతులు ఇదే అభిప్రాయాన్ని తెలియజేసి వ్యవసాయంలో తమ అనుభవాలను తెలియజేశారు. మధ్య మధ్యలో వ్యవసాయం సాగు పై డాక్యుమెంటరీ ప్రదర్శిస్తూ వ్యవసాయ శాస్త్ర వేత్తలు సేంద్రియ వ్యవసాయం, తెగుళ్ల నివారణ పై సూచనలు చేశారు. కూరగాయల సాగు ఏవిధంగా చేయాలి, ముందుగా నేలను ఏవిధంగా సిద్ధం చేసుకోవాలి అనే వివరాల నుండి వాటిని నాటడం, నీళ్ళు ఎప్పుడెప్పుడు ఎంత మోతాదులో ఇవ్వాలి, తెగుళ్లను ముందుగానే ఎలా పసిగట్టాలి, వాటి ఆనవాళ్లు ఎలా ఉంటాయి, ఏ తెగులుకు ఏ విధంగా నివారించవచ్చు అనే వివరాలను డా. అనిత కుమారి, ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయం, హైదారాబాద్ వేరు అవగాహన కల్పించారు. పళ్ల సాగు, మెళకువల పై డా. వి. సుచిత్ర, సీనియర్ శాస్త్రవేత్త రాజేంద్రనగర్ వివరించగా పూల తోటల సాగుపై డా. జి. జ్యోతి వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త, ఆయిల్ పామ్ సాగు పై వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు వి. సరోజినీ దేవి వివరించారు. ఉద్యానవన శాఖ అదనపు సంచాలకులు కే. రామలక్ష్మి, కృషి వాస్ నుండి అనుభవజ్ఞులైన అధికారులు పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించారు.



## రాములు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది: రాజేంద్రప్రసాద్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గంగపుత్ర కాలనీకి చెందిన బొలెమోని మేస్త్రి రాములు తెల్లవారుజామున మరణించడం జరిగింది. మరణ విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మృతిదేహానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి భరోసా ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. కుమ్మరి గోవిందు శ్రీరంగాపూర్ టౌన్ ఎస్సీ సెల్ శీను, నాయకులు గాలెన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కానుకుర్తి గ్రామానికి చెందిన మ్యాతరి నర్సిములు ఇటీవల హైదరాబాద్ లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశత్తు కింద పడి మరణించాడు. వారి కుటుంబం పేదరికంలో ఉండడంతో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్ తన వంతుగా పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. భవిష్యత్తులో పిల్లల చదువులకు, పోషణకు సహాయం చేయడానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర హన్మంతు,సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్,మండల నాయకులు మహేష్, కానుకుర్తి అంబేద్కర్ సంఘం నాయకులు అశోక్,బీఎస్పీ నాయకులు,అజయ్, వెంకటయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడ పోటీలలో ప్రథమ బహుమతిని సాధించిన కోస్గి విద్యార్థి జోసెఫ్..



**కోస్గి మేజర్ న్యూస్:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 27,28 న హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడలలో కోస్గి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థి జోసెఫ్ శారీరక విభాగం షాట్‌పుట్ లో ప్రథమ బహుమతిని సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ రెడ్డి శుక్రవారం నాడు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తమ పాఠశాల విద్యార్థి ప్రథమ బహుమతి సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వంగా ఉందని అన్నారు. ఈసందర్భంగారాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాదించినందుకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాధిక,కోస్గి పట్టణ ప్రజలు, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శోభా విద్యార్థి జోసెఫ్ ను అభినందించారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ కలీల్ సూచించారు. శుక్రవారం మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలను స్పెషల్ ఆఫీసర్ తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం ,వంట గదుల పరిశుభ్రత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు వంట చేసే పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వంట గదులో భద్రపరిచిన బియ్యాం,ఆహర ధాన్యాల నాణ్యతలు పరిశీలించి, మెనూ ప్రకారం తాజా కూరగాయలతో విద్యార్థులకు భోజనం అందించాలన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పరిశుభ్రత పాటిస్తూ స్వచ్ఛమైన వంట పదార్థాలు ఊపయోగించి మధ్యాహ్నం భోజనం రుచిగా వండాలని వంట నిర్వాహకులకు సూచనలు, సలహాలు చేశారు. మధ్యాహ్న భోజనాని ప్రతిరోజు ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ఆనంతరం స్పెషల్ ఆఫీసర్ విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన ఇద్దరు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న యు లక్ష్మి కి 12,000 కే శ్రీరాములు కు 5000 రూపాయలు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి బాల పీరు వెంకటయ్య బ్యాదరి శాంతయ్య కర్రెల శ్రీరాములు యాప చెట్టు సామేలు రవి శివ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ లో ఉన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి, ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుని రాజు కాదు బూజు పట్టిస్తున్న రేవంత్ ప్రభుత్వం

- రైతు సంబరాలు ఎందుకు రైతులను నిండా ముంచినందెకేనా?
- బి యాదగిరి అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘాం జిల్లా ప్రధాన కార్యదర్శి




**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** నవంబర్ 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు లో జరిగే రైతు సదస్సుకు హాజరవుతూన్న సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ కార్యాలయంలో ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఎ ఐ పి కె స్ )జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సదస్సులతో రైతు రాజు ఎలా అవుతాడు పూర్తిస్థాయిలో రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వకుండా రైతును అప్పుల బూజు పట్టిస్తున్నరన్నారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఎన్నికల సందర్భంగా రైతులకు పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండ ప్రభుత్వం మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోగల అమిస్తాపూర్ లో మూడు రోజులపాటు రైతు సదస్సును ఏర్పాటు చేసి రైతు పండగ చేసుకోవాలని రైతుని రాజుని చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడడం విడ్డూరంగా ఉంది. రైతులకు పూర్తి స్థాయిలో ఋణమాఫీ, రైతుభరోసా వేయకుండా రైతులను రాజు గాదు అప్పుల బూజు పట్టిస్తుందన్నారు. ఇచ్చిన తొమ్మిది రకాల హామీలు మద్దతు ధరలు, పూర్తిస్థాయిలో రుణమాఫీ,రైతు భరోసా, అన్ని పంటలకు బోనస్, వేయాలన్నారు రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకుగాను 22లక్షల 37వేల రైతులకు 17,933 కోట్లు మాత్రమే మాఫీచేసి మిగిలిన 20 లక్షల మంది రైతులను ఆగంచేశారు. ఖరీఫ్ పంటలకు రైతు భరోసా వేయకుండా అప్పుడు ఇప్పుడు అంటూ రైతులను మోసం చేశారు. రాష్ట్రంలో యాసంగి పంటల సాగు ప్రారంభమై పెట్టుబడుల పట్లరైతుల్లో ఆందోళన మొదలైంది. సర్కారు రైతుభరోసాపై అస్పష్టత నెలకొనడం బ్యాంకుల్లో రుణాలు మాఫీకాక కొత్త రుణాలు అందే పరిస్థితి లేకపోవడంతో యాసంగి పెట్టుబడులు ఎలాఅని రైతు ఆందోళన చెందుతున్నారు. మళ్లీ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర బాట పట్టాల్సి వస్తుందా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నవంబర్ 30 న మహబూబ్ నగర్ వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారంగా పూర్తి స్థాయిలో ఋణ మాఫీ, ఖరీఫ్ (వానకాలం) రభి (యాసంగి) రెండు పంటలకు సంబందించి రైతు భరోసా వేయండి లేనియాడలా రాష్ట్ర వ్యాప్తంగా ఇతర రైతు సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చెపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణ, సహాయ కార్యదర్శి కొండ నర్సింలు బి నారాయణ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం పదవి కాంగ్రెస్ భిక్ష కాదు. - కే సి ఆర్ పెట్టిన బిక్ష

- రేవంత్ రెడ్డి మసలుకుని మాట్లాడాలి
- బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించడం వల్లే రేవంత్ రెడ్డి సి ఎం అయ్యారని ఆ పదవి కాంగ్రెస్ పెట్టిన బిక్ష కాదని కేసీఆర్ పెట్టిన బిక్ష అని నారాయణపేట జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రం సింగారం చౌరస్తా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సత్యనారా యణ చౌరస్తా నుండి జిల్లా పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ తో ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ శ్రీ.కోటి రెడ్డి గారు, మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్ రెడ్డి , మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్ మోహన్ రెడ్డి జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉద్యమ కారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ నవంబర్ 29, 2009 ఇది యావత్తు తెలంగాణ ప్రజలకు ఎంతో సుపరిచిత మైన రోజు. కేసిఆరో చచ్చుడో తెలంగాణ వచ్చుడో " అని గర్జించి కేసిఆర్ గారు ఆమరణ నిరాహర దీక్ష చేపట్టిన చారిత్రాత్మకమైన రోజు14 ఏళ్ల సుదీర్ఘమైన మలిదశ ఉద్యమం సాకారమైన రోజు.చావును సైతం లెక్క చేయకుండా కేసిఆర్ గారు ఆమరణ నిరాహార రక్ష చేపట్టడడం ఫలితంగా, ఎంతో మంది విద్యార్థుల బలిదానాలు కారణంగా, కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు వంట వార్పు, రైల్ రోకో, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె వంటి ఉద్యమాలు చేయడం కారణంగా చేసేది ఏమీలేక అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పని సరి పరిస్థితుల్లో దిగివచ్చి 'తెలంగాణ రాష్ట్ర ' ఏర్పాటు ప్రకటన చేసింది. 2004 ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేస్తామని అప్పటి టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీలు పొత్తు పెట్టుకొని, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేయడం వల్లనే 2004 నుంచి 2014 వరకు వందల మంది విద్యార్థులు, ఎంతో మంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వచ్చింది. తొలిదశలో ఎంతో మంది పోరాడినా, మలిదశ ఉద్యమం చేపట్టి చావును సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని తీసుక రావడమే కాకుండా, పదేళ్ళ పాటు దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన కేసిఆర్ గారు యావత్తు నాలుగున్నర కోట్ల మంది ప్రజానికానికి తెలుసు. అలాంటి మహానీయుడైన కేసిఆర్ గారిని ప్రతినిత్యం నీవు పూజించినా తప్పు లేదు. మళ్ళీ ఒక్కసారి ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకోవాల్సిన అవసరం నెలకొంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలపై అవగాహన కోసం విద్యార్థులకు మాక్ పోలింగ్..



**కోస్గి మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధానమైన ఎన్నికల విధానాలను విద్యార్థులకు తెలియజేసేందుకు మాక్ పోలింగ్ విధానాన్ని నిర్వహించారు. శుక్రవారం కోస్గి పట్టణంలోని శాంతినికేథన్ పాఠశాలలో విద్యార్థులకు,తల్లిదండ్రుల కు మాక్ పోలింగ్ నిర్వహించారు. భారత దేశం ప్రపంచంలో నే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని,ప్రతి పౌరునికి ఓటు హక్కును కల్పించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ గజానంద్ తెలిపారు. పాఠశాలలో మాక్ పోలింగ్ లో భాగంగా ప్రత్యేక పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఓటు వేసే విధానాన్ని తెలియజేసారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో ఓటుహక్కును వినియోగించాలని తెలిపారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి మన రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందని అన్నారు. ఈసందర్భంగా పాఠశాల సిబ్బంది మాధవరెడ్డి,నాగ రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు....



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో సీయోను చర్చి నందు గురువారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో స్థానికి చర్చి మరియు కల్వాల్ చర్చి చిన్నారులు, నృత్యాలతో, పాటలతో అలరించారు, ఈ కార్యక్రమాని ఉద్దేశించి గ్రేస్ ఫుల్ గ్యధరింగ్ వారి పాస్టరు ఎం రాజు యేసు క్రీస్తు జననము సర్వమానవాళి పాపవిముక్తి మరియు ఆయన బోధలు ప్రపంచానికి అనుసరింపదగినవని బోదించడం జరిగింది. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల క్రైస్తవ సంఘస్తులు, పెద్దలు చిన్నలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. గ్రామ పెద్దలు, పాస్టర్లు కేకు కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలుపడము జరిగింది. ఈ వేడుకలో స్థానిక పాస్టర్ ఎం ఎల్ ఎస్. పీటర్, చర్చి సభ్యులు మరియు ముఖ్య అతిథులుగా, కాంగ్రెస్ పార్టీ మండల సహాయ కార్యదర్శి సుదర్శన్ గౌడ్, మాజీ ఉప సర్పంచి శ్రీనివాస్ గౌడ్, నడిపి కురుమూర్తి గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు రాములు గౌడ్, కుర్మారెడీ, బడే సాబ్, ఈశ్వర్, %ణ%. ఆంజనేయులు, కల్వాల్ జయప్ప, తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల భూసేకరణ రద్దు గిరిజనులు,బిజెపి విజయం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్, మేజర్ న్యూస్ :** సిఎం సొంత జిల్లా లగచర్లలో భూసేకరణ ను రద్దు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించడం అది గిరిజనులు,బిజెపి సాగించిన ఉద్యమ ఫలితమేనని జిల్లా బిజెపి అద్యక్షుడు పి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫార్మా కంపెనీ కోసం సి ఎం రేవంత్ రెడ్డి రాక్షసంగా వ్యవహరించి గిరిజనుల భూమిని లాక్కోవాలని చూశారని అన్నారు. గతంలో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ మించి రాత్రి పూట గిరిజనులపై దండయాత్ర చేసి మహిళలు అని చూడకుండా అరెస్ట్ చేయించారని అన్నారు. అయినప్పటికీ గిరిజనులు మొక్కవోని దీక్షతో పోరాటం సాగించారని వాటికి బిజెపి ఎంపిలు డి కే.అరుణ, ఈటల రాజేందర్,కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బిజెపి పక్ష నేత మహేశ్వర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ నాయకులు అండగా నిలిచారని అన్నారు. ఈ సంఘటనతో జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించి దర్యాప్తు ప్రారంభించదాంతో చేసేదిలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూసేకరణ రద్దు చేసి తోక ముడిచిందన్నారు.

## రేపటి బందు పాఠశాలల బంద్ విజయ వంతం చేయండి

### పిడి ఎస్ యు విద్యార్థి సంఘాలు




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాల నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ హాస్టల్స్ గురుకులాలు ప్రభుత్వ స్కూల్స్‌లలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం కలుషితమై విద్యార్థుల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు దీన్ని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 30వ తేదీ నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక షాహిద్ భగత్ సింగ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు పి.రామకృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరహరి పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్,గౌస్ పాల్గొని మాట్లాడడం జరిగింది.

**ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పాఠశాలలకు హాజరు కావాలి..**

**మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఉండాలి..**

**భోజన కమిటీ తిన్నాకే విద్యార్థులకు వడ్డించాలి...**





**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మండలంలో నీ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పాఠశాల విధులకు హాజరుకావాలని మండల విద్యాధికారి బాణం విష్ణు తెలిపారు.. పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు మండల ఇన్చార్జిలైన ప్రత్యేక అధికారులు పాఠశాలలను విజిట్ చేయనున్నారు.. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలపై అధికారులకు. ప్రజలకు. ఉపాధ్యాయులు నమ్మకం కలిగించేలా తమ విధులు నిర్వహించాలన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ వల్ల చాలా గురుకుల పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు తలెత్తుతున్నాయని వీటిపట్ల ఉపాధ్యాయులు జాగ్రత్తగా ఉండాలని మధ్యాహ్న భోజనా కమిటీ తిన్నాకే భోజనాన్ని విద్యార్థులకు వడ్డించాలని ఆయన పిలుపునిచ్చారు. వెల్టూరు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఎంఈఓ మధ్యాహ్న భోజనం చేశారు. గట్లకనపూర్ జిల్లా పరిషత్. జీవుల తండా. స్కూల్ తాండ పాఠశాలలను ఎంఈఓ తనిఖీ చేశారు ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కు ఉపయోగిస్తున్న కూరగాయలు. బియ్యంను. పరిశీలించి ఎంఈఓ ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు చేశారు.

## రైతు పండుగను విజయవంతం చేయండి

### వ్యవసాయ అధికారి



**వంగూరు మేజర్ న్యూస్ :** నేడు అమిస్తాపూర్ మహబూబ్ నగర్ జిల్లా నందు నిర్వహించే రైతు పండుగను మండల రైతులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని శు క్రవారం మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని కోరారు. రైతు పండుగకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్టు తెలిపారు. ఇట్టి రైతు సదస్సులో రైతులకు వ్యవసాయ పరికరాలపై నూతన సాగు విధానాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. దీంతోపాటు వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని కంపెనీల పెస్టిసైడ్ సీడ్స్ స్టాల్స్ తో పాటు పామ్ ఆయిల్ పంటలకు సంబంధించి స్టాల్స్ ను ఏర్పాటు చేస్తారన్నారు. పట్టుపురుగుల పెంపకం పాడి పశువులు గొర్ల పెంపకం పై డెమో నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. రైతు సదస్సుకు వచ్చే రైతుల కోసం ప్రభుత్వము బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని మండల రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

## రెండు లక్షల రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మకం

### - రాష్ట్ర కాంగ్రెస్ కల్లుగీత విభాగం చైర్మన్ నాగరాజు గౌడ్



**అమరచింత, మేజర్ న్యూస్ :** అమరచింత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి భారతదేశ చరిత్రలోనే చారిత్రాత్మకంగా తెలంగాణ నిలిచిందని రాష్ట్ర కాంగ్రెస్ కల్లు విభాగం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ పేర్కొన్నారు, శుక్రవారం అమరచింత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో 100% రుణమాఫీ పూర్తయిందని కొన్ని ప్రాంతాల్లో కేవలం 10 శాతం రుణమాఫీ కాకుంటే ప్రతిపక్షాలు కావాలనే రచ్చ చేస్తున్నారని ఆయన విమర్శించారు, గత 1%ూ% ఏళ్లలో ఏడు లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చి వెళ్లిన గత పాలకులు తమ సంక్షేమ పథకాలు చూసి ఒర్వ లేక విమర్శలు చేస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు, రైతుల రుణమాఫీ తో పాటు ధాన్యం ఇచ్చిన మూడు రోజులకే వారి అకౌంట్లో డబ్బులు జమవుతున్నాయని అంతేకాకుండా క్వింటాల్ కు 500 బోనస్ అందిస్తున్న ఘనత తమ సీఎం కే దక్కుతుందని అన్నారు, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 51 వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు ఆయన పేర్కొన్నారు, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు, ప్రజాపాలన ఏర్పడి ఏడాదికావస్తున్న సందర్భంగా ప్రజా విజయవత్సవాల్లో భాగంగా మూడు రోజులుగా మహబూబ్ నగర్ లో జరుగుతున్న రైతు సదస్సులో చివరి రోజైన శనివారం సీఎం హాజరవుతున్నారని కావున ఎమ్మెల్యే శ్రీహరి ఆదేశాల మేరకు రైతులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుర్ ఖాన్ పట్టణ మండలాధ్యక్షుడు అరుణ్ కుమార్ మహేందర్ రెడ్డి నాయకులు మార్క వెంకటయ్య, మనివర్ధన్ రెడ్డి, తిరుమలేష్, విష్ణు, హనుమంత నాయక్, నాగేష్, కాసిం, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## వృధా కాదు నీ మరణం రేపటి సూర్యుని కిరణం

### - తల్లి పార్థివ దేహాన్ని వైద్య కళాశాలకు అప్పగించినందుకు

### - గోరింక కృష్ణకు పలువురు మేధావుల అభినందనలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లోకిరేవు గ్రామానికి చెందిన గోరింక చెన్నమ్మ సంతాప సభకు నిన్న శుక్రవారం లోకిరేవులో జరిగింది. ఈసభకు పలువురు రాష్ట్ర స్థాయి మేధావులు హాజరై చెన్నమ్మ కుమారుడు కృష్ణను అభినందించారు. చెన్నమ్మ పార్థివ దేహాన్ని నారాయణపేట ప్రభుత్వ వైద్య కళాశాలకు అందించినందుకు,పలువురు మేధావులు మాట్లాడుతూ చెన్నమ్మ భౌతికంగా మరణించవచ్చు కానీ ఎంతో మంది వైద్య వృత్తిని అభ్యసిస్తున్న వారికి చెన్నమ్మ పార్థివ దేహం శాస్త్ర పరిశోధనకు ఉపయుక్తంగా ఉంటుందని,ఇలాంటి నిర్ణయాల వల్ల భారత వైద్యశాస్త్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని,భావితరాలకు,నవసమాజానికి గోరింక కృష్ణ నిర్ణయం దిక్సూచిక అని పేర్కొన్నారు. ఇలాంటి గొప్ప నిర్ణయం ఎవరు తీసుకున్న స్వాగతించాలని,మారుమూల గ్రామాలకు సైతం ఇలాంటి మంచి విషయాలు వెళ్లాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ జాతర ఫౌండర్ సుధాకర్,జడ్చర్ల సూర్య తెలుగు దినపత్రిక జర్నలిస్ట్ సురేందర్,సిపిఎం జిల్లా కార్యదర్శిరాములు,టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్వకేట్ రాములు,సిఐటియు జిల్లానాయకులు తెలుగు సత్తయ్య,తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్,జిల్లా నాయకులు రాజేష్ మాదిగ,బీహెచ్ఈఎల్ రిటైర్డ్ ఎంప్లాయ్ ఆనంద్,టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి గోప్లాపూర్ యాదయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వసుప్పుల ప్రవీణ్ కుమార్,కంచనపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు,లోకిరేవు మాజీ సర్పంచ్ సత్యం,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లోకిరేవు యాదయ్య,బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్,స్థానిక అంబేద్కర్ యువజన సంఘం యువకులు,పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జనకు వేలాదిగా తరలి రండి

### - డిసెంబర్ 1న మాలల ప్రతాపం చూపిద్దాం

### - ఉద్యోగస్తులు వేలాదిగా తరలి రావాలని పిలుపు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** డిసెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్లోని జరగబోయే మాలల సింహగర్జనకు ప్రతి గడప గడప నుండి వేలాదిమంది లక్షలాది మాలలు ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని అలంపూర్ మాలల సంఘం అంబేద్కర్ నాయకులు మద్దిలేటి బలగం నాగరాజు లు సూచించారు. ప్రతి పల్లెలో ఉన్న మాలలు గడప గడప నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి మాలల విశ్వరూపం ఏమిటో చూపించాలని అన్నారు. మాలల సింహగర్జనకు ఎమ్మెల్యే వివేక్ మరియు మాల ఎమ్మెల్యేలు అధిక సంఖ్యలో పాల్గొని మాలల యొక్క విశ్వరూపం ఏమిటో మా సత్తా చూపిస్తామని అన్నారు. రాష్ట్రంలో మాలలు అధిక సంఖ్యలో లేరని కొంతమంది సోదరులు దుష్ప్రచారం చేస్తున్నారని దీనికి దీటుగా డిసెంబర్ ఒకటో తేదీన జరగబోయే మాల సింహ గర్జనను మన సత్తా ఏమిటో చూయించి రాజకీయ పార్టీలకు మాలల సత్తా చూపిస్తామని అన్నారు. వా తెలంగాణ రాష్ట్రంలో మాలలు అధిక సంఖ్యలో లేరని కొంతమంది సోదరులు దుష్ప్రచారం చేయడం సబబు కాదని అలా అనుకుంటే రాష్ట్రంలో ఉన్న దుష్ప్రచారం చేస్తున్న మాల సోదరులపై కొంతమంది మన మాదిగ సోదరులు అయినటువంటి వారి వారి కుటుంబాలలో ఎంతమంది క్రిస్టియన్ సర్టిఫికెట్లు తీసుకున్నారు దేవాలయాలకు ఎంతమంది వెళ్తున్నారు హిందూమతం ఎంత మంది పాటిస్తున్నారు. వాటిపైన రాష్ట్ర ప్రభుత్వం కానీ కేంద్ర ప్రభుత్వం కానీ సర్వే చేయించాలని తెలిపారు. ఏదిఏమైనా డిసెంబరు ఒకటో తేదీన జరగబోయే మాలల సింహగర్జనకు ప్రతి గడప గడప నుండి ప్రతి మాల సోదరుడు సింహ గర్జనలు పాల్గొని మాలల సత్తా విశ్వరూపం చూపించాలని ప్రభుత్వాలకు కన్నులు తెరిచే విధంగా ఆ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం కేవలం ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీలను అధికారంలోకి రాకుండగా రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నుండి ఆదేశాలు వచ్చే విధంగా కుట్రలు పన్నారని ఇది కేవలం పార్లమెంటులో అందరూ ఎంపీలతో ఏకగ్రీవంగా వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టకుండా కేంద్ర ప్రభుత్వం దొంగ చాటున బిల్లును ప్రవేశపెట్టకుండా సుప్రీంకోర్టు నుండి తీర్పును వెల్లడించడం జరిగిందన్నారు. ఏదేమైనా ఎస్సీల వర్గీకరణ అనేది పార్లమెంటు పరిధిలో ఉంది తప్ప రాజ్యాంగంలో రాసిన ప్రకారం రాజ్యాంగాన్ని రాసిన బాబా సాహెబ్ అంబేద్కర్ అంశాలను ఎక్కడ పరిగణలోకి తీసుకోకుండా కేవలం సుప్రీంకోర్టు ద్వారా జడ్జిమెంట్ ఇప్పించడం ఇది ఎస్సీలకు అవమానకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు మనోహర్ బాలరాజు పాల్గొన్నారు.

## రైతు పండగ సందర్భంగా మరికొందరికి రుణమాఫీ చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సత్య శీలా రెడ్డి

### - సన్న వడ్లకు రూ.500 బోనాస్



**రేవల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం రైతులకు 2లక్షల రుణమాఫీ అమలు చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు సేకరించారు.రేవల్లి మండలంకు సంబంధించి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ లలో, పేర్ల తప్పుల వల్ల,రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అవ్వనటువంటి లబ్ధిదారులను మరో 156 మంది నిర్ధారించి,అటువంటి అర్హుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ప్రభుత్వం ఆమోదం తెలుపగానే అర్హతలు గల రైతులకు రేపు 30 తేదీ న మహబూబ్ నగర్ జిల్లాలో జరుగుతున్న రైతు పండగ కార్యక్రమం లొ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి అకౌంట్ లొ డబ్బులు జమ చేస్తారని శుక్రవారం గోపాల్ పేట్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఉమ్మడి మండలాల అధ్యక్షుడు సత్య శీలా రెడ్డి స్పష్టం చేశారు. అలాగే రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తూ, సన్న వడ్లకు మద్దతు ధరకు అదనంగా క్వింటాలుకు బోనస్ రూ.500 ప్రభుత్వం చెల్లిస్తుందని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను గందరగోళం, వేధించటం వంటి పెడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రేవల్లి మండలానికి సంబంధిచి విద్యుత్ సమస్యలు తీర్చడానికి ఎమ్మెల్యే మేఘ రెడ్డి మండలంలో ఉన్న మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం మూడవ పంపు వద్ద ఉన్న 220 కె వి సబ్ స్టేషన్ నుండి 33కె వి సరఫరా లైన్ ను మండల పరిధిలో ని అన్ని 33 కె వి విద్యుత్ ఉప కేంద్రాలకు కలపడానికి ప్రణాళిక చేస్తున్నారు అని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు మాట్లాడుతూ ప్రభుత్వ మారిన ఏడాదిలో 500 లకే గ్యాస్ సిలిండర్, ఫ్రీ బస్, ఉచిత కరెంట్, రైతు రుణమాఫీ, ప్రభుత్వ ఉద్యోగాలు, సకాలంలో జీతాలు, వృధాప పెన్షన్లు అందిస్తుంటే, మరో పక్క బి.ఆర్.ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి ఎక్కే వెంకటేష్,తిరుపతయ్య, సురేష్ గౌడ్, రాంచంధర్, పరుశరాములు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాలమూరు ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేస్తాం

### - రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం అయన మహబూబ్ నగర్ జిల్లా అధికారుల సమీకృత కార్యాలయ భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, రాష్ట్రస్థాయి నీటిపారుదల శాఖ అధికారులు, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై మాట్లాడిన అనంతరం నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జూరాల, నెట్టెంపాడు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలు, అన్ని లిఫ్ట్ ఇరిగేషన్లతో పాటు, పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ఇందుకుగాను అవసరమైతే నెలవారిగా బడ్జెట్ కేటాయించి పూర్తి చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. ఇందులో భాగంగా పాలమూరు– రంగారెడ్డి తో పాటు, అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో ఫాస్ట్ ట్రాక్ లో పూర్తి చేసేందుకు ముందుకు వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అతి పురాతన ప్రాజెక్టు ఆర్డీఎస్ కింద 18 టిఎంసిల నీటినిలువకు గాను కేవలం 5,6 టీఎంసీల నీటిని మాత్రమే వినియోగించుకోవడం జరుగుతుందని, ఆర్డీఎస్ జూరాల లింకు కెనాల్ ద్వారా అనుసంధానించినప్పటికీ ఇప్పటివరకు పనులు పూర్తి కాలేదని, ఈ ప్రాజెక్టు కింద చేపట్టిన రిజర్వాయర్ల పూర్తితో పాటు, పూర్తి సామర్థ్యంలో నీరు వినియోగించుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జూరాలలో 16 టీఎంసీల నీటి సామర్థ్యం ఉన్నప్పటికీ ఆరు, ఏడు టీఎంసీల కన్నా నీరు నిలువ ఉంచుకోలేకపోతున్నామని, ప్రభుత్వం జూరాల ప్రాజెక్టు రిజర్వాయర్లో పూడికతీత చేపట్టినట్లయితే 16 టీఎంసీల నీరు నిలువ ఉంటుందని అన్నారు. పాలమూరు ఫేస్ టు కింద జూరాల తిరుగు జలాల ద్వారా పనులు చేపట్టి మరికొంత ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చని, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కింద గరిష్టంగా నీటిని వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని తద్వారా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రైతుల, ప్రజల సాగునీటి సమస్యలు తీర్చేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ఉదండాపూర్ రిజర్వాయర్ ను త్వరగా పూర్తిచేస్తే సగం మహబూబ్నగర్ జిల్లాకు నీరు వస్తుందని, అందువల్ల త్వరితగతిన ఉదండాపూర్ రిజర్వాయర్ కు నీరు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు రాహుల్ బొజ్జ, ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు విష్ణువర్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఉమ్మడి జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్లు ,ఎస్సీలు, ఇతర ఇంజనీర్లు, అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, తదితరులు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.

## రైతులకు ఉచితంగా అజోలా కవర్ల పంపిణీ..



**హన్వాడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కారం తండా గ్రామంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాడి పరిశ్రమలు గల రైతన్నలకు అజోల్ల కవర్లను ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ వంశీ కృష్ణ అదేవిధంగా ఐసిఐసిఐ ఫౌండేషన్ ప్రతినిధి రవికుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పంచాయతీ సెక్రటరీ వంశీ మాట్లాడుతూ రైతులు అజోల్ల కవర్లను అజోల్ల పెంచుకోవడానికి వినియోగించుకోవాలని అజోలా పెంచుకోవడం ద్వారా ఆవులకు, బర్రెలకు దానలాగా ఉపయోగపడుతుందని అదేవిధంగా ఈ యొక్క అజోల పెంచుకోవడం వల్ల పాలలో ఫ్యాట్ శాతం పెరుగుతుందని దీనికి తోడు ఈ యొక్క అజోల్లను వరిచేలలో వేయడం ద్వారా గాలిలో ఉండే నత్రజని ని పీల్చుకొని కలుపు నివారణ చర్యగా కూడా పనిచేస్తుందని తెలియజేశారు రైతులకు సేంద్రియ వ్యవసాయం పైన అదేవిధంగా వ్యవసాయంలో నూతన ఒరవడిని పరిచయాలు చేస్తున్న ఐసిఐసిఐ ఫౌండేషన్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ ప్రతినిధి రవికుమార్ పాడి రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలించాలి

### - అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని నూటికి నూరు శాతం కొనుగోలు చేసి కేంద్రాల నుండి తరలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీ 100% పూర్తి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన మహబూబ్ నగర్ జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి తో కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజా ప్రతినిధులతో వానకాలం ధాన్యం సేకరణ పై సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే శనివారం లోపు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి చెల్లింపులు చేయాలని అన్నారు .అదేవిధంగా ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని నూటికి నూరు శాతం కేంద్రాల నుండి తరలించాలని చెప్పారు. సన్న ధాన్యాన్ని ప్రోత్సహించాలని, రేషన్ కార్డుదారులందరికీ సన్నధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినందున రాష్ట్రవ్యాప్తంగా 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం సేకరించవలసి ఉందని తెలిపారు . అలాగే ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు చెల్లింపులు సైతం జాప్యం లేకుండా చేయాలని చెప్పారు. వనపర్తి ,గద్వాల, నారాయణపేట జిల్లాలలో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎక్కువగా ఉందని, తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాల్సిన అవసరం ఉందని, అదే విధంగా చెల్లింపులు కూడా వెంటనే చేయాలని చెప్పారు. మిల్లర్లు తప్పనిసరిగా ప్రభుత్వ ధాన్యాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉందని , ప్రైవేటు వ్యాపారస్తులు, మిల్లర్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో పాటు, బోనస్ కన్నా ఒక రూపాయి తక్కువకి కొనుగోలు చేయకుండా నియంత్రించాల్సిన అవసరం ఉందని అన్నారు. మహబూబ్నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, నారాయణపేట శాసనసభ్యురాలు ఫర్నికా రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి ,షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ,డి సి సి బి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి లతోపాటు, రాష్ట్ర పౌరసరఫరాల అధికారులు, రెవిన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## షరత్తులు లేకుండా మహిళా రిజర్వేషన్ అమలు చేయాలి

### - తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కొండికంటి పద్మావతి




**పాలమూరు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావాలని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కొండికంటి పద్మావతి డిమాండ్ చేశారు. డిసెంబర్ 6 నుండి 8వరకు ఢిల్లీలో జరుగుతున్న భారత జాతీయ మహిళా సమాఖ్య 22వ జాతీయ మహాసభల పోస్టర్స్, కరపత్రాలను శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ 78 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశం లో మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ హక్కులు సాధించేందుకు సాగిస్తున్న పోరాటంలో మహిళలు అనేక మైలురాళ్లు దాటారని, చట్టసభలలో మహిళల భాగస్వామ్యం కోసం ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు. మహిళా సాధికారత,హక్కుల సాధనకై మహిళలు బలమైన చేసేందుకు సిద్ధం కావాలని కోరారు. ఢిల్లీ లో జరిగే జాతీయ మహాసభలకు మహిళలు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు జి భార్గవి, కార్యవర్గ సభ్యులు కోటా శ్రీలత ఎం మాధవి కౌన్సిల్ సభ్యులు ఎం జ్యోతి ఎం పద్మ సత్యమ్మ పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రభుత్వ స్కూళ్లు గురుకుల పాఠశాల కళాశాలల్లో రాష్ట్ర విద్యా కమిషన్ ఆకస్మిక తనిఖీలు

### భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు -విద్యా కమిషన్ సభ్యులు చారకొండా వెంకటేష్



**మహబూబ్ నగర్ మెజర్ న్యూస్ :** శనివారం విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ జిల్లా కేంద్రంలోని షాశాబ్ గుట్ట ప్రభుత్వ పాఠశాల, కళాశాల ఏదిరలోని ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం హై స్కూలు అర్బన్ ఏనుగొండలోని కేజీవీబీ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల, తిరుమల హిల్స్ లోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ స్కూళ్ళలో, గురుకుల విద్యాలయాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, నాణ్యత లోపిస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అధికారులను హెచ్చరించారు. వంట గదిలో పరిసరాలను సామాగ్రిని, పరిశీలించారు. కూరగాయలు తాజాగా లేకపోవడంతో వాటిని సప్లై చేసే వారిని, హెచ్చరించి, ఆ కూరగాయలను వండకూడదని ఆదేశించారు. కూరగాయలు తాజాగా ఉంటేనే వాడాలని లేని పక్షంలో తాజా కూరగాయలు తెప్పించుకోవాలని సూచించారు. రోజూ ఉపాధ్యాయులు రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు అల్పాహారం, భోజనాన్ని వడ్డించాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తరగతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు, వసతులపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి, మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సియంవో బాలు యాదవ్ బైకాని పాల్గొన్నారు.

## రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ గ్రామ శివారులో మూడు రోజులపాటు నిర్వహించే రైతు పండుగకు నిన్న శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్ హాజరైనారు,ఆయనతోపాటు నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి కో ఆర్డినేటర్ దారా భాస్కర్,రాష్ట్ర మత్స్యశాఖ సెక్రటరీ కోట్ల రాజేష్(కొండల్),మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి,కొల్లూరు ఖాజా, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు ప్రేమ్ చంద్,మరికంటి నరసింహులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నీలకంఠ స్వామి దేవాలయంలో మండల జాంద్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దీపోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాంద్ర సంఘం పెద్దలు, పురుషులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం.
## - బీజేపీ నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మృతుని కుటుంబానికి అండగా ఉంటామని బీజేపీ నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ శేఖర్ యాదవ్ ఇటీవల మృతి చెందారు, శుక్రవారం విషయం తెలుసుకున్న బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి మృతుని నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు, కుటుంబానికి అండగా ఉంటామని, భవిష్యత్తులో ఏ అవసరం ఉన్న ఆదుకుంటామని భరోసా ఇచ్చారు, పిల్లల పై చదువులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు, అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో బండెల రామచంద్రారెడ్డి, పురం శేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటేష్ యాదవ్, నరేష్ చారి, సురేందర్, బాబీ దేవ్, దామోదర్, మహేష్, అంజి, శివకృష్ణ, శ్రీను, తదితరులు ఉన్నారు.

## దీక్ష దీవాస్ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.




**అచ్చంపేట, మేజర్ న్యూస్ :** అచ్చంపేటలో శుక్రవారం దీక్ష దీవాస్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అమీనోద్దీన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు అనంతరం పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మన ఉద్యమ నేత కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దీక్షకు దిగి తన ఉక్కు సంకల్పాన్ని చాటి చెప్పిన రోజు అని గుర్తు చేశారు. తన ప్రాణమే ఫణంగా పెట్టి మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూది తెలంగాణ వచ్చుడో. కేసీఆర్ సచ్చుడో అని గర్జించి దశాబ్దాల అన్యాయంపై ఆమరణ దీక్షతో తిరుగులేని అస్త్రం సంధించి ప్రతి తెలంగాణ బిడ్డను ఉద్యమంలో మమేకం చేసి ఢిల్లీ మెడలు వంచిన అపూర్వమైన ఘట్టమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల పిఎసిఎస్ అధ్యక్షులు మంద రాజిరెడ్డి, బల్మూర్ మండల నాయకులు బండపల్లి వెంకటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, సర్పంచుల సంఘం వంగూర్ మండల మాజీ అధ్యక్షులు అంకూరి అంజి, రంగాపూర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అప్పగింత.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన శేఖర్ గౌడ్ ఈనెల 11న సెల్ ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సాంకేతిక పరిజ్ఞానంతో కానిస్టేబుల్ సహాయంతో రికవరీ చేసి గుర్తించిన సెల్ ఫోన్ ను సీఐ నాగార్జున సమక్షంలో శుక్రవారం శేఖర్ గౌడ్ కు సెల్ ఫోన్ ను అప్పగించడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. పట్టణంలో సెల్ ఫోన్ దొంగలు ఎక్కువయ్యారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మాధవరెడ్డి సూచించారు.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న అచ్చంపేట పద్మశాలి మహిళ సంఘం సభ్యులు.



**అచ్చంపేట, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం చివరి శుక్రవారం సందర్భంగా పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో అచ్చంపేటకు చెందిన పద్మశాలి మహిళా సంఘం మహిళలు దాదాపు 30 మంది విజయవాడ కనకదుర్గ దేవిని దర్శించుకున్నారు. మహిళ సంఘం అధ్యక్షురాలు దాసుపత్రి శకుంతల ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనం చేసుకొని కృష్ణా నదిలో కార్తీక దీపాలను వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో మహిళ సంఘం ఆధ్వర్యంలో విహారయాత్రకు వెళ్లి దైవ దర్శనం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహిళ సంఘం అధ్యక్షురాలు దాసుపత్రి శకుంతల, గంజి నిర్మల, కోట ప్రశాంతి, ఇమ్మడి రాజేశ్వరి, దాసు జంగమ్మ, కుకుడాల నారాయణమ్మ, క్యామ తిరుపతమ్మ, మాకం పద్మ, వనం శ్రీదేవి, క్యామ పద్మ, కర్నాటి బాలమణిలు పాల్గొన్నారు.

# రేపే మాలల సింహగర్జన:
### - జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ : బ్యాగరి వెంకటస్వామి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో రేపు సింహ గర్జన నిర్వహించబోతున్నామని ఉమ్మడి మహబూబ్ నగర్ నుంచి మాలలంతా తరలిరావాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ దళితరత్నం బ్యాగరి వెంకటస్వామి కోరారు. దళితుల ఐక్యత,రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా మాలల సింహగర్జన జరుగుతుందన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనం ఆవరణలో జరిగిన జాతీయ మాలమహానాడు మహబూబ్ నగర్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పెరిగిన దళితుల జనాభా దామాషా ప్రకారం 25శాతం రిజర్వేషన్ పెంచుకునేందుకు ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో అక్టోబర్ 25న భద్రాచలంలో మొదలైన మాలల మహాపాదయాత్ర రేపటితో ముగుస్తుంది అన్నారు. మాలలు,మాల ఉప కులాల ప్రజలందరూ లక్షలాది గా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలోజిల్లా అధ్యక్షుడు గండీటి చిన్న, ఉపాధ్యక్షు బ్యాగరి దాసు, కోశాధికారి వాల్తాటి ఆంజనేయులు,జిల్లా అధికార ప్రతినిధిగుడ్ల రవికుమార్, కార్యదర్శులు బ్యాగరి సత్తయ్య, గాజ వెంకట్రాములు, రామచంద్రయ్య,టంకర శ్రీనివాస్,యాదగిరి పాల్గొన్నారు.

# ప్రియుడుతో కలిసి భర్తను హత్య చేసిన భార్య




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రియుడుతో కలిసి భర్తను చంపి ఆత్మ హత్యగా సృటించిన మిస్టరిని ఎట్టకేలకు పోలీసులు చెదించారు . ఈ ఘటనపై శుక్రవారం నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూడుకుర్తి గ్రామానికి చెందిన జగదీష్, కీర్తి ఇద్దరు భార్యాభర్తలు. వీరికి 2011 సంవత్సరంలో ప్రేమ వివాహం జరిగింది. వీరికి 12 సంవత్సరాల కుమారుడు సాయి అక్రంత్ 1 9 సంవత్సరాల కూతురు మృతి శరణ్య ఉన్నారు. తండ్రి లక్ష్మయ్య టీచర్గా పనిచేస్తూ చనిపోగా మృతునికి అటెండర్ ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం బిజినపల్లి మండలం ఎం పీ డీ వో కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో అతని భార్య కీర్తి కల్వకుర్తికి చెందిన ఎస్.బి.ఎం రియల్ ఎస్టేట్ సంస్థలో సేల్స్ మెన్ గా పని చేయుటకు వెళ్ళింది. అక్కడ గుడ్ల నర్వ గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి అది కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. దీంతో ఇరు కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి. ఊరు పెద్దమనుషుల సమక్షంలో నచ్చచెప్పిన కీర్తి ప్రవర్తనలో మార్పు రాలేదు. ఎలాగైనా తన భర్త జగదీష్ ను అడ్డు తొలగించుకోవాలని పథకం రచించింది. ఈనెల 24న దేవుని దర్శనం పేరిట తన అత్తగారి ఇంటికి తూడుకుర్తి తీసుకు వెళ్ళింది. ప్రియుడు నాగరాజుతో మందు కలిపిన కల్లు తెప్పించి భర్త జగదీష్ కు తాపించింది. స్పృహ కోల్పోయిన తర్వాత జగదీష్ ను తీసుకొని పక్కనే ఉన్న కే ఎల్ ఐ కాలువ వద్దకు తీసుకువెళ్లి ప్రియుడు అతని స్నేహితుల సహాయంతో హత్య చేసి అందులో పడేశారు. మరుసటి రోజు 25 వ తారీకు కీ కేఎల్ఐ కాలువలో డెడ్ బాడీ కనిపించిందని స్థానికులు బిజినపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్నారు.మృతుడి తరపు వారు ఫిర్యాదు చేయడంతో భార్య కీర్తిని అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసింది తానేనని అంగీకరించింది. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసులకు తెలిపింది. ఈ కేసులో శుక్రవారం నిందితులను కీర్తి,నాగరాజు,సాయికుమార్,పద్మ వారికి సహకరించిన కుట్రలో భాగమైన శివ, సుధాకర్లను అరెస్టు చేశారు. రిమాండ్ కు తరలించారు. పరారీలో ఉన్న మోహన్ త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. శారీరక సుఖానికి అలవాటు పడి కుటుంబాలను నాశనం చేసుకోకూడదని జిల్లా ప్రజలకు డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు సూచించారు.

## రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగ పరచుకోవాలి కె వి ఎన్ రెడ్డి



**వంగూర్ మేజర్ న్యూస్ :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి అన్నారు ఆయన శుక్రవారం మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. దానితోపాటు సన్న వడ్లకు 500 రూపాయల బోనసు లభిస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే బోనస్ తో రైతులకు లాభం చేకూరుతుందన్నారు. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులకు వారి ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నట్టు తెలిపారు. రెండు లక్షలకు పైబడిన రుణాలు జనవరి నెలలో మాఫీ కానున్నట్లు తెలిపారు. దీంతో పాటు వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో రైతు భరోసా పై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రైతుల ఖాతాలలో రైతు భరోసా డబ్బులను జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి సివిల్ సప్లై డిటి రాఘవేందర్ రెడ్డి జిల్లా క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ సాయిబాబా సీఈవో విష్ణుమూర్తి మాజీ ఉప సర్పంచ్ వేమారెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో
### విద్యార్థులకు నాణ్యత మైన ఆహారము ఇవ్వకపోతే కఠి చర్యలు



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** ఈరోజు అమ్రాబాద్ మండలం కేంద్రంలోఈ రోజు అమ్రాబాద్ ఎంపీడీవో వెంకటయ్య నిర్వహిస్తున్న టువంటి కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక చేయడం జరిగింది తనిఖీల్లో భాగంగా పాఠశాల పరిసరాలు పరిశుభ్రత టాయిలెట్ నిర్వహణ భోజనశాల స్టాక్ రూమ్ కూరగాయల తనిఖీ డైనింగ్ హాల్ పరిసరాలను పరిశీలించడం జరిగింది పరిశీలనలో వంట వండిన విధానాన్ని మరియు విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని నాణ్యతను పరిశీలించి నాణ్యత విషయములో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని ఇన్చార్జి ప్రిన్సిపల్ ఉమా మరియు వంట మనుషులకు తెలియజేయడం జరిగినది కూరగాయల సరఫరా చేసే కాంట్రాక్టర్ నాణ్యత వస్తువులు సరఫరా చెయ్యని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవలసిందిగా ప్రిన్సిపల్ కు తెలియజేయడం జరిగినది పరిశీలనలో టాయిలెట్లు పరిసరాలు కొంత అపరిశుభ్రంగా ఉన్నందున స్థానిక గ్రామపంచాయతీ సిబ్బందితో ఇంకుడు గుంత ఏర్పాటు చేయుటకు తెలియజేయడం జరిగింది సందర్భనలో పిఆర్ఏఈ రుక్మాంగద మరియు ఏపీవో రఘు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య (www.suryaa.com) లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757